ఎమ్మెల్యే వీరేశంకు ఘనస్వాగతం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ శాసన సభ్యులుగా వేముల వీరేశం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా శనివారం సాయంత్రం హైదరాబాదు నుండి నకిరేకల్ వెళ్తున్న సందర్భంలో చిట్యాల పట్టణ కేంద్రంలో ఘన స్వాగతం లభించింది ఈ సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య పార్టీ నాయకులు కాటం వెంకటేశం, ఎద్దులపురి కృష్ణ ,జంపాల వెంకన్న ,రేముడాల మధు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ రీజియన్

ఆదివారం | డిసెంబర్10,2023 | www.navatelangana.com

ఉచిత ప్రయాణం ప్రారంభంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, శ్రీ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఆర్టీసీ ఎండి, సజ్జనార్ తో ప్రారంభించగా, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమన్వయంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొలువుదీరిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు



ప్రమాణస్వీకారం చేస్తున్న సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



ప్రమాణస్వీకారం చేస్తున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



ప్రమాణస్వీకారం చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేల్



ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఉత్తమ్‌కు మంత్రి పదవి దక్కడం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే నల్లమాదవ ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో సివిల్ సప్లై మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి పదవి దక్కడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంపిణీ చేస్తున్న హర్షం వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో సమస్యలన్నీ పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆశించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాష కస్తాల శ్రావణ్ కుమార్ నాయకులు సుంకరి శివరాం యాదవ్ మజీద్ పాశం రామరాజు జింజరాల సైదులు గొట్టేముక్కుల రాము బి గోవిందరావు వీరయ్య జైలు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-గరిడేపల్లి

తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మలిదశ ఉద్యమకారుడు, మండల స్టూడెంట్ కన్వీనర్ మచ్చహుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం గరిడేపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఉద్యమం సమయంలో ఉద్యమకారులపై అనేక కేసులు నమోదయ్యాయని అట్టి కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కేసులు ఎత్తివేతకు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 2009 నుంచి 2014 వరకు మండలంలో మలిదశ ఉద్యమకారులపై అనేక కేసులు నమోదయిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీసుకున్న నిర్ణయానికి వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మేకపోతుల నర్సయ్యగౌడ్, పెండెం ధనయ్యగౌడ్, రావుల సాయిగోపి, బచ్చలకూరి నాగరాజు, మచ్చ హుస్సేన్, పిడమర్తి అంజి, రాం సైదులు, రాతికింది వీరస్వామి, అంజయ్యగౌడ్, గోపాల్ దాస్ హుస్సేన్ పాల్గొన్నారు.

మా గ్రామాలకు కొత్త బస్సులు వచ్చేనా!

- బస్సు సౌకర్యం లేని 11 పంచాయతీలు,28 ఆవాస గ్రామాలు
- ఉచిత బస్సు సౌకర్యం పొందేది ఎట్లా!
- ఆందోళనలో మహిళలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యారంటీ పథకాల అమలులో భాగంగా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజున పురస్కరించుకొని మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.అదే తరుణంలో బస్సుసౌకర్యం లేని గ్రామీణ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎట్లా ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తామన్న 1050 బస్సుల్లో కొన్నిటిని తమ గ్రామాలకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.మండలంలో 14 రెవెన్యూ గ్రామాలతో పాటు 31 గ్రామపంచాయతీలు ఉండగా 31 గిరిజనతండాలు ఉన్నాయి.15 ఆవాసగ్రామాలుగూడెంలు ఉన్నాయి. మండలంలోని 11 గ్రామపంచాయతీలతో పాటు మరో 30 ఆవాసగ్రామాలు,గూడెంలకు బస్సు సౌకర్యం లేదు. మండలకేంద్రం నుంచి నేరుగా జిల్లా కేంద్రమైన యాదాద్రి భువనగిరికి బస్సు సౌకర్యమే లేదు.మరో 8 గ్రామ పంచాయతీలకు నేరుగా మండలకేంద్రానికి వచ్చేందుకు బస్సు సౌకర్యం లేదు.మండలంలోని సగం గ్రామాలకు బస్సుసౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం ఈ గ్రామప్రజలకు అందాలంటే నూతనంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు కోరుతున్నారు.

మండలంలో బస్సు సౌకర్యం లేని గ్రామ పంచాయతీలు

చిమిర్యాల,కంకణాలగూడెం,చిల్లాపురం,కోర్రతండా,కొర్లగడ్డతండా,గంగమూలతండా,వాచ్యతండా,కడవగండితండా,బోటిమీదితండా,వల్లగట్టుతండా, రాచకొండ (గుడితండా)

మండల కేంద్రానికి నేరుగా బస్సు సౌకర్యం లేని గ్రామ పంచాయతీలు

గుజ్జ, మల్లారెడ్డిగూడెం, లింగంవారిగూడెం, సర్వేలు, అల్లందేవిచెర్వులు, కోతులాపురం, డాకుతండా, మరిబాయితండా

బస్సు అంటే ఎరుగని ఆవాస గ్రామాలు

గాంధీనగర్‌తండా,సభావత్‌తండా,బోటిమీదితండా,సీత్యతండా,ఆంబోతుతండా,గరకతండా,బోడగుట్టతండా,బండోనిబాయితండా,మూడుగుడిసెలతండా,అలుగుతండా,మేళ్లచెర్వుతండా,దేశ్యతండా,శేరిగూడెం,దోనెలతండా,నాగంవారిగూడెం, గొల్లగూడెం, బోడమర్లగడ్డ, పెద్దబాయిగూడెం, హరిజన వాడకాలనీ, బట్టోనిబాయిగూడెం, సాయిగోనిబాయి, గొల్లగూడెం, పుర్లకుంట,కాశవారిగూడెం, దుబ్బల్లగూడెం, ఎర్రగుంట, చిట్టన్నబాయి, గోగులోనిబాయి, కురుమకొత్తగూడెం.



గృహ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నివాసగృహాల్లో పనిచేసే గృహ కార్మికుల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ పేట జిల్లా కోఆర్డినేటర్ కాసా అనసూర్య కోరారు.మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని నెంబర్‌టూ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.గృహ కార్మికుల యూనియన్‌లో ఇప్పటివరకు 800 మంది సభ్యులుగా ఉన్నారని, వారికి ప్రభుత్వ పథకాల్లో అవకాశం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గృహాల్లో పనిచేస్తున్న గృహ కార్మికులను ప్రభుత్వం గుర్తించి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ కల్పించి చట్టపరమైన రక్షణతో వారికి భరోసాను ఇవ్వాలని కోరారు.ఎనిమిది గంటల పనికి రూ.12 వేల వేతనం ఇవ్వాలని, వారంలో ఒక్కరోజు సెలవు కేటాయించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గృహ కార్మికుల అధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, పద్మ, రేణుక, శారద, నాగమ్మ, వరలక్ష్మీ, నిర్మల, ఇతర గృహ కార్మికులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌గా ఎంజీయూ విద్యార్థి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సౌత్ వెస్ట్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ 54 కేజీల విభాగంలో ఛాంపియన్ గా ఎం జి యు విద్యార్థి తాటికొండ కార్తీక్. నిలిచారు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమండ్రి వేదిక గా జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ కు చెందిన విద్యార్థి తాటికొండ కార్తీక్ ఎం జి యు కు ప్రాతినిధ్యం వహించి 54 కేజీల విభాగంలో ఛాంపియన్ గా శనివారం నిలిచాడు. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ జలంధర్ వేదికగా జనవరి 24 నుండి 27 వరకు జరగబోవు ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కార్తీక్ ఎంపికయ్యాడు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన కార్తీక్ ను స్పోర్ట్స్ సెక్రటరీ డా ఉపేందర్ రెడ్డి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా మురళి డా శ్రీనివాసరెడ్డి అభినందించారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం షురూ


కోదాడలో..

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్డీవో కిషోర్ కుమార్ బస్ డిపో మేనేజర్ శ్రీహర్ష ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపోలో సుమారు 39 పల్లె వెలుగు, 18 ఎక్స్ప్రెస్ బస్సులకు ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ప్రతి మహిళ ప్రయాణికురాలుకు జీరో టికెట్ను కొడతామని తెలియజేశారు అధికారులు సూచించారు. మహిళలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు పడుతున్న బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ సౌకర్యం కల్పించాడని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బస్టాండ్ సెంటర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు బస్సులో వెళ్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరికొందరు మహిళలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా నుండి వస్తూ అక్కడ వరకు టికెట్ తీసుకున్నామని తెలంగాణ బోర్డర్ చెక్పోస్టు రామాపురం క్రాస్ రోడ్డు నుండి టికెట్టు తీసుకోలేదని ఉచితంగా ప్రయాణించామని జీరో టికెట్ చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ లు స్వామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, బాగ్దాద్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్ నగర్ టు హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సుకు స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి పలువురు మహిళలు మాట్లాడుతూ హైదరాబాదుకు వెళ్ళటం తిరిగి రావటం ఉచిత ప్రయాణ వసతి కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఉద్యోగస్తులకు కళాశాలల వెళ్లే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు మహిళలకు ఆర్థిక భారం లేకుండా పోతుందన్నారు ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు ఎస్కే సైదా గౌడ సంఘం అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ వీరారెడ్డి బచ్చలకూరి రామనాథం గురుమూర్తి విజయరాజు పుట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో..

పేదలకు వరం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్
- రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయగా రూ. 10 లక్షలు
- మాజీమంత్రి దామోదర్ రెడ్డి
- ప్రారంభమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

నవతెలంగాణ-సూర్యాపేట

పేదలకు వరం రాజీవ్ఆరోగ్య శ్రీ పథకమని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం స్థానిక ఏరియాస్పత్రిలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన రాజీవ్ఆరోగ్యశ్రీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పటిష్టంగా చేపట్టిన పథకాన్ని జిల్లాలో ప్రారంభించుకున్నామని తెలిపారు.జిల్లాలో ఏరియాస్పత్రితో పాటు హుజూర్‌నగర్, కోదాడ ఏరియాస్పత్రుల్లో ఆ పథకం ద్వారా మెరుగైన సేవలందిస్తామన్నారు.అర్హులైన ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్‌లో పనిచేస్తున్న వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వైద్య సహాయం అందనున్నాయని తెలిపారు.అనంతరం



రాజీవ్ ఆరోగ్యశ్రీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రెడ్డి, డీఐఓ డాక్టర్ వెంకటరమణ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజద్అలీ,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ శాసనసభలో శనివారం భువనగిరి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి తాము ఎలప్పుడు అండదండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేషగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర మనోహర్‌గుప్తా, టంటం జహంగీర్, కాసుల ఆంజనేయులుగౌడ్, పంజాల సత్తయ్యగౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, సోమ ముత్యాలు, జంగయ్య యాదవ్, కొత్తపల్లి సందీప్, కట్ట వినోద్, సదానందం, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీతోనే తెలంగాణకు బాటలు

- మాజీమంత్రి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపిన సోనియా గాంధీ తెలంగాణకు బాటలు వేశారని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక కొత్త బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన కట్ చేసిన అనంతరం మాట్లాడారు. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందదంగా ఉందన్నారు.ఇది చేతల ప్రభుత్వం అని ఇలా గెలిచి అలా ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కొనియాడారు. సోనియా పుట్టినరోజు సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆరు గ్యారెంటీ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అదేవిధంగా చేయూత స్కీం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కోసం రూ.10,00,000 వరకు కవరేజి పెంపు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ పదవి చేపట్టకుండా తృణప్రాయంగా వదిలి వేసినమహనీయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్,చకిలం రాజేశ్వరరావు,పెద్దిరెడ్డి రాజా,శనగాని రాంబాబు గౌడ్, అంజాద్ అలీ,కక్కిరెని శ్రీనివాస్, బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, లింగస్వామి,నరేందర్ నాయుడు, వై.ఎల్.ఎన్ గౌడ్,మదుకర్ రెడ్డి, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.


పాలకవీడులో..

సోనియా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరాభిమాని

స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌కె. సాజిద్‌ఖాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 77వ జన్మదినం సందర్భంగా 77 లీటర్ల పాలతో సోనియా ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం సోనియాగాంధీ 75వ జన్మదినం సందర్భంగా స్థానిక తన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ బెంజారపు రమేష్‌గౌడ్,గుంటిసైదులు ముదిరాజ్, గుంటూరు చిట్టిబాబు, గంజిగుట్లగోపినాథ్, ఎస్‌కె.రెహమాన్,సిద్ధిపరుశరామ్‌యాదవ్, జల్లేపల్లిసైదాచారి, మామిడినాగరాజు, మామిడిసూర్యప్రకాష్, పోలెబోయిన లింగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్‌లో..

నూతనకల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు .ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా నాయకురాలు మహేశ్వరం చంద్రకళ స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి నాయకులు తొలకలూరి సైదులు గౌడ్ ఉప్పుల పాపయ్య దరిపల్లి వీరన్న జటంగి గణేష్ గుగులోత్ కృష్ణా నాయక్ లావుడియా సజ్జన్ నాయక్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ మాజీ సర్పంచులు, , ఎంపిటిసిలు అనుబంధ సంఘాలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి :మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయినగంగరాజుయాదవ్, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, ఉపాధ్యక్షులు వీరబోయిన లింగమల్లు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పుల లింగయ్యయాదవ్, కార్యకర్తలు ఉప్పుల శ్రీను, వీరబోయిన శ్రీశైలం, పవన్, నవీన్ ,కార్తీక్, సందీప్, గణేష్, మనోజ్, మహేష్, రంగన్న, గుండాల ప్రవీణ్, మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు సోనియాగాంధీ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని మామిళ్ళమడవలో ఆ పార్టీ జిల్లా నాయకులు నూకల జగన్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు వాసంపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ ఎంపీటీసీ భూక్యా పద్మ వీరన్న,వార్డు సభ్యులు లాలు ఆ పార్టీకి రాజీనామా చేసి జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరారవి, పార్టీ నాయకులు అంగోతుభిక్షం, పాషా, తూర్పుతండా అధ్యక్షుడు భూక్యా రవి, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.పార్టీ కౌన్సిలర్ రణపంగు నాగయ్య కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రాచకొండఅజయ్, పాల్వాయికృష్ణమూర్తి, కొణతంరాంరెడ్డి, గజ్జలకోటేశ్వరరావు,పాండునాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, సైదానాయక్, మచ్చ శ్రీనివాస్, మహ్మద్‌కలీం, జాఫర్,జానిమియా, మిరియాలనాగరాజు,గోపి, సాయికుమార్, కొప్పుల శ్రీను,రంజాన్, షేక్ జానీ, చిలక రాజు జానయ్య, కృష్ణ, ప్రతాప్ ,శేఖర్ చారగుడ్ల వెంకటేశ్వర్లు,జనార్ధన్‌రెడ్డి,పేర్వాల రంగారెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల:మండలవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినవేడుకలు నిర్వహించారు.ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరన్ననాయక్ సోనియమ్మ చిత్రపటానికి పూలమాలలేసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు చింతమల్ల రమేష్, వెన్న మధుకర్‌రెడ్డి, అప్పిరెడ్డి, నంద్యాల నరేష్ రెడ్డి, వేముల చిన్న, సమీర్,అనిల్,సంజీవ,జానకిరాములు,ఎల్క నర్సి రెడ్డి, మునీర్, నాగు, వీరన్న, నగేష్,జాఫర్, వెంకన్న, పాండు పాల్గొన్నారు.

మోతె: మండలపరిధిలోని సిరికొండ గ్రామంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ ఉపేందర్‌గౌడ్, నూకల భానుసుందర్‌రెడ్డి,వార్డుసభ్యులు జలంధర్‌రెడ్డి,గోవర్ధనాచారి, సీనియర్ నాయకులు సతీష్‌బాబు, వేట సైదులు,రాజిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మ దినోత్సవ వేడుకలను పట్టణంలోని స్థానిక రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుల పై ఉందని ఆ క్రమంలో భాగంగానే తాను సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను మానసిక వికలాంగుల కేంద్రంలో నిర్వహించి మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి ఘనంగా సోనియా గాంధీ గారి జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం తమకెంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతగాని అంజయ్య, గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు చింతకుంట్ల సూర్యం, మున్సిపాలిటీ మైనార్టీ సెల్ రెండో వార్డు అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో...

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సురేష్ రావు మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం రోజే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు త్యాగం, కష్టంతోనే నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యం సహాయం పది లక్షలు అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, ఎంపీటీసీ కొండేటి పవన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, గజ్జల సైదిరెడ్డి, మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు, చెరుకు ఉపేందర్, కేకే, శివనాయక్, సందీప్ రాథోడ్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, లింగయ్య ఒగ్గు రవి, శ్రీను, సైదా, జామ్ల, రమేష్ పాల్గొన్నారు.


నాగారంలో...

చిలుకూరు: తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియా గాంధీకి ఎంత సేవ చేసిన తక్కువే అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె సొందు మియా అన్నారు. శనివారం మండల కేంద్రంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించామన్నారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రం కల్పించారన్నారు ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను వంద రోజులలో ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీ చూపిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎడవల్లి పుల్లారావు సర్పంచ్ వెంకటేశ్వర్లు అలస కాని వెంకటయ్య కోడారు గురవయ్య పొందూరి రమేష్ దొంతగాని నరసింహారావు గంగిరెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో..

నాగారం: 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఏఐసీసీ అధ్యక్షురాలు సి డబ్ల్యూ సి సభ్యురాలు సోనియా గాంధీకి దక్కుతుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. శనివారం నాగారం చౌరస్తాలో నాగారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంచుతూ బాణాసంచా కాలుస్తూ ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆకుల బుచ్చిబాబు. మండల శాఖ అధ్యక్షులు తోడుసు లింగయ్య మాట్లాడుతూ ప్రజల దీవెనలతో తల్లి సోనియమ్మ నిండు నూరేళ్ల ఆరోగ్యంతో జీవించాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను హామీ మేరకు తొలి సంతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని ఇచ్చిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో నిధులు నీళ్ల నియామకాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందిందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలమ కంటి సోమయ్య వెంకట బిక్షం. మాజీ ఎంపిటిసి నాతి వీరమల్లు గౌడ్. పాశం యాదవ రెడ్డి. గుంటకండ్ల అశోక్ రెడ్డి. పానగంటి నరసింహారెడ్డి. కన్నబోయిన రామ్మూర్తి. పంది శీను. నాగారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయికుమార్. లింగమల్లు. ఉమేష్. నాగరాజ్. ఎంపీటీసీలు సర్పంచులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు. మహిళా నాయకురాలు. ఎన్ ఎస్ యు ఐ సంఘాల నాయకులు. కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండల కేంద్రం లో ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలకు పూలమాలలు వేసి కేకే కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. వి సుబ్బారావు లు మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం తరపున దేశ సేవ చేస్తున్న గొప్ప మహనీయులు సోనియా అని, తెలంగాణ లో ఎంతోమంది తల్లుల కడుపుకోత చూడలేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత సోనియాకి ఉందన్నారు.2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అధికారం ను సోనియా గాంధీకి జన్మదిన కానుకగా అందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, సైదా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, సర్పంచ్ రసింహ,నాయకులు బెల్లంకొండ నరసింహారావు, మునగాల భాస్కర్ రెడ్డి, బాల సైద,బుదిగె సైదులు,శ్రీకాంత్,సందీప్,శేషిరెడ్డి,శేషు,నాగరాజు,నాగయ్య, ప్రేమ్ కుమార్, వల్లభరెడ్డి, నాగుల మీరా,బుచ్చయ్య, సుబ్బు గౌడ్,రమేష్, వెంకట్ రెడ్డి,సైదిరెడ్డి,రాజేష్, సైదులు,శ్రీను,అరోను,అజయ్, సైదా,కిషన్, రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి , ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సోనియాగాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం శుభసూచకమన్నారు. పేదప్రజలను ఆదుకునే లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని తెలిపారు. హుజుర్నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించడం ఇరిగేషన్ శాఖా మంత్రిగా నియమించడం మన ప్రాంత ప్రజలకు ఎ ఎ0తో అదృష్టమన్నారు. ఈసందర్భంగా మంత్రి పదవిని పొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ పర్టీ ఆధ్వర ంలో శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ డ్డి, ఎంపిపి పెండెం సుజాత, మాజి జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, నాయకులు బండా నర్సిరెడ్డి, సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి వై బాల సైదులు బిక్షం వెంకటేశ్వర్లు బి. శీను జానయ్య బతుకు సైదులు వీరబాబు. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల తొమ్మిదవ రాష్ట్రస్థాయి క్రీడలు

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023- 2024 సంవత్సరంకు సంబంధించిన 9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ రాష్ట్రవ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల తేది 9 నుండి 12తేది వరకు జరుపబడుచున్న క్రీడల్లో భాగంగా మొదటిరోజు శనివారం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో జరుగుతున్న కార్యక్రమానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీసక్కునాయక్, ఎస్‌డీసీసీ చైర్మెన్ అనురాధ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, రాజాపేట ఎంపీపీ గోపగని బాలమణి యాదగిరిగౌడ్, రాజపేట సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ రమేశ్, వార్డు సభ్యులు ఎర్రగోకుల జశ్వంత్, నల్లగొండ ప్రాంతీయ సమన్వయాధికారిని ఎస్.అరుణ కుమారి,యాదాద్రి ప్రాంతీయ సమన్వయాధికారిని రజిని, యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్ హాజరయ్యారు.అదే విధంగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌పీడీ, పీఈటీలు కూడా హాజయ్యారు.కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహాచారి అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ జ్యోతి ప్రజ్వలనంగావించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు.వందేమాతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ఓవరాల్ ఇన్‌చార్జిఉదయ్ భాస్కర్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ సహకారంతో జాతీయ ,ఒలింపిక్స్, సొసైటీ జెండాలను ఎగురవేశారు.వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను అంగరంగ వైభోగంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సక్రునాయక్ మాట్లాడుతూ ఈ క్రీడల పోటీలను స్ఫూర్తిగా తీసుకొని,రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.గౌరవ అతిథిగా వచ్చిన అనురాధ, బాలమణి, ఈశ్వరమ్మ జ్యోతి, మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలపడాలంటే క్రీడలు చాలా ఉపయోగ పడతాయని చెప్పారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని, ఈ రోజు ఓటమే రేపటి విజయానికి తొలిమెట్టు అని తెలిపారు. జాతీయస్థాయిలో రాణించుటకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆర్‌సీఓ ఎస్.రజిని మాట్లాడుతూ నిరంతర సాధనతోనే విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని చెప్పి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు ఇంకా అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు.రాజాపేట లో రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.



కారోబార్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

మండలంలోని కొరటికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కారోబారుగా పనిచేస్తున్న పెండెం సత్యపాల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబానికి మండల, గ్రామ పంచాయతీఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున శనివారం రూ.5 వేల ఆర్థికసాయం అదజేశారు.ఈ కార్యక్రమంలో యూని యన్ మండల గౌరవ అధ్యక్షులు నోములస్వామి, అధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య, ఉపాధ్యక్షులు రాగటి శ్రీని వాస్, నాయకులు మేడే యాదయ్య, పోలేపాక నర్సింహ, సుంచు చంద్రయ్య, సుంచుకిష్టయ్య, పబ్బతి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ తమ పాత్రను పోషించారు.ప్రిన్సిపాల్గా కృతికరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్గా శ్రీనైన, బాలాజీ, కలెక్టర్గా తేజస్విని,ఈవోగా ధనుసాయిరెడ్డి, డిప్యూటీ ఈవోగాశృతి,ఎంఈఓగా సమీరా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, వైస్ప్రిన్సిపాల్ రమాదేవి ఉపాధ్యాయులుగా తమ పాత్ర పోషించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

యువకుడు చెరువు లో దూకి ఆత్మహత్య

నవతెలంగాణ-బీబీనగర్



గుర్తుతెలియని యువకుడు బీబీనగర్ మండల కేంద్రంలో పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి చెరువులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద కు చెరుకుని చెరువులో దూకినట్లు తెలిపారు. పది నిమిషాల పాటు ఈత కొడుతూ మునిగిపోతుండగా వారు సహాయం అందించడానికి వద్దకు వెళ్లగా అప్పటికి నీటిలో మునిగిపోయిన నట్లు తెలిపారు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందిచడంతో పోలీసులు, భువనగిరి అగ్నిమాపక శాఖ సిబ్బంది గ్రామానికి చెందిన ముదిరాజు సొసైటీ వారు రాత్రి పొద్దుపోయే వరకు చెరువు లో మృతదేహం కోసం వెతికిన ఆచూకీ లభించకపోవడంతో ప్రయత్నం విరమించారు. ఘటన వద్ద మృతుని ఫోన్ లభించిందిని, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని రఘునాథపురం గ్రామంలో శనివారం సోనియాగాంధీ 78 వ, జన్మదినం పురస్కరించుకొని రఘునాథపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఎండి చైర్మెన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 300 మందికి పైగా పాల్గొన్నారు.

నార్కట్పల్లి డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తా

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్పల్లి



నార్కట్ పల్లి డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తా నని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీని అమలు చేస్తూ శనివారం స్థానిక బస్టాండ్ లోమహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి నార్కట్ పల్లి డిపో గురించి ప్రస్తావన చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని మహిళలకు ఉచిత బస్సు కానుకను అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో నకిరేకల్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచి నేటి నుంచే నుంచే అమలు చేస్తున్నట్లు చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తనపైట్క నమ్మకంతో అత్యధికంగా మెజార్టీ ఇచ్చారని. వారి నమ్మకానికి అనుగుణంగా నియోజకవర్గంలో ఉన్న బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ధర్మారెడ్డి పల్లి కాలు,వ పిల్లాయిపల్లి కాలువ, సాగునీటి ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , రాష్ట్ర మంత్రుల సహకారంతో నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు

ఘనంగా వేముల వీరేశంకు స్వాగతం..

నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలుపొంది శనివారం ప్రమాణ స్వీకారం అనంతరం నకిరేకల్ కు వస్తున్నారని నార్కెట్పల్లి బస్ డిపోలో ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు విషయాన్ని తెలుసుకున్న కార్యకర్తలు భారీగా బస్టాండ్ కు చేరుకున్నారు. వందలాదిమంది కార్యకర్తలు, మహిళల మధ్య అలంకరించిన ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా బస్ డిపోకు వచ్చిన తరుణంలో డిపో మేనేజర్ వెంకటమ్మ ఆయనను సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సర్పంచులు దూదిమెట్ల స్రవంతి, మాదాసు చంద్రశేఖర్, దాసరి రాజు, సామ నరేందర్ రెడ్డి, ఎం పీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, సట్టు సత్తయ్య, శేఖర్, ఎండి సర్వర్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



కుంభం అనిల్కుమార్రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని స్వగృహంలో బ్లాక్ కాంగ్రెస్ భువనగిరి అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో మండల ంలోని ముఖ్యనాయకులు వెళ్లి కుంభం అనిల్కుమార్రెడ్డిని శనివారం శాలువాలు, పూల మాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజక వర్గంలో 40 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్కుమార్రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల పార్టీ కార్యకర్తలు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అసెంబ్లీలో ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన కుంభంకు ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపారు. ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నుచ్చు నాగయ్య యాదవ్, ఎడ్ల శ్రీనివాస్, ముప్పల సత్యనారాయణ, చుక్కస్వామి, చిన్నం శ్రీనివాస్, బాల్ద ఐలయ్య, మచ్చ పాండు పాల్గొన్నారు.

చామల, బండ్లను కలిసిన ప్రశాంత్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదు గాంధీభవన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్రెడ్డి కేక్ కట్ చేయగా, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్కుమార్రెడ్డి, సినిమా డైరెక్టర్ బండ్ల గణేష్లతో కలిసి ఆలేరు మండలం రాఘవపురం ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ హాజరయ్యారు. రాజకీయ సినీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలబొకే అందజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంచారు

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సుంకిశాలలో శనివారం బోదాసు యాదయ్య అనారోగ్యానికి గురై మృతిచెందాడు. వారి కుటుంబాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్రెడ్డి పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు వెంకట్రెడ్డి,కొండే కిష్టయ్య, వేములభిక్షపతి, కుమార్, బాలయ్య, బొందయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా ఆధ్యాత్మిక రంగంలో సత్కారం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



సంస్కృతి పరిరక్షణ సేవా సమితి సూరారం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో జరిగిన కవి సమ్మేళనంలో వివిధ సేవలలో నిర్విరామంగా పాల్గొంటున్న ప్రముఖులను మెమెంటో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ధార్మికవేత్త కాచారం కైలాసపుర శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని కూడా ఆధ్యాత్మిక సేవారంగంతో పాటు పలు సందర్భాలలో అన్నదాన కార్యక్రమాలు చేసి అన్నార్థులకు ఆకలి తీరుస్తున్న సందర్భంగా సన్మానపత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. సంస్కృతి పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చింతపట్ల వెంకట రమణాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కవులు కళాకారులు పాల్గొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంగా కోలుకోవాలని చౌటుప్పల్ మండలం పీపల్పహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పీపల్పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి ఆధ్వర్యంలో కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టాలని శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్రెడ్డి,గ్రామ శాఖ ప్రధానకార్యదర్శి ఎర్ర అంజయ్య,రంగనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ వినుకొండ సత్యనారాయణ, వార్డు సభ్యులు ఎర్ర గోపాల్,వలిగొండ కల్యాణ్రవి, నల్లంకి మాధవిమల్లేష్గౌడ్, ఆలయ డైరెక్టర్లు చిదుగుళ్ల లింగస్వామిగౌడ్,చిర్కే అశోకొరెడ్డి పాల్గొన్నారు.

నేడు శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సుంకిశాలలో కొలువైఉన్న శ్రీపద్మావతి అలువేలుమంగ సమ్మేత శ్రీవెంకటేశ్వర స్వామి 26వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం 12 గంటలకు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీ వారి మంగళ శాసనములతో శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని శ్రీ వెంకటేశ్వరస్వామి సాంఘిక సేవా సమితి సభ్యులు తెలిపారు.శనివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా యాగశాల ప్రవేశం, గరుడాదివాసం, హవనం, అలంకార సేవా, ధ్వజారోహణం, భేరీపూజా, దేవతాహ్వానం, తీర్థప్రసాద వితరణ మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలోని తెలంగాణతల్లిచౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేక్కట్ చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొలబోయేన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉండి పక్క రాష్ట్రంలో పార్టీ పోయినా సరే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను తీర్చిన తల్లి సోనియమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్గౌడ్, ఎంపీటీసీ పెండల భారతమ్మ పాండు ,చౌల్లరామారం సర్పంచ్ నిమ్మన గోటిజోజి , పట్టణ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ గోలి రామ్రెడ్డి, కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమన్నకంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు చెడే మహేందర్, కాంగ్రెస్ నాయకులు రమేష్, సోమన్నపాండు,నవీన్, మల్లేష్,యాదగిరి,నర్సింహ పాల్గొన్నారు.



అడ్డగూడూరు

ఆత్మకూర్ఎం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ మండలకార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షులు యాసలక్ష్మారెడ్డి, ఎంపీపీ తండమంగమ్మశ్రీశైలంగౌడ్ పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్రెడ్డి, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు జన్నాయి కోడే నగేష్,ఎంపీటీసీలు మర్యాల వెంకటేశ్వర్లు, సోలిపురం మల్లారెడ్డి,ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్,మండల నాయకులు ముద్దసాని సిద్దులు, కందడి అనంతరెడ్డి, బత్తినిఉప్పలయ్య, పోతగాని మల్లేశం, నాగం లక్ష్మారెడ్డి, పాశం వినోద, తొండల అనిల్, గుండెగాని కిరణ్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్పోచంపల్లి :తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు,పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, 9వార్డు కౌన్సిలర్ భోగ విష్ణుభానుమతి,10 వార్డు కౌన్సిలర్ మోటే రజిత రాజు,జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గుణగంటి రమేష్, కాంగ్రెస్ నాయకులు తడక గౌరీశంకర్, కర్నాటి సుధారాణిబాలరాజు, అంకం పాండు, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, కృష్ణారెడ్డి, బిట్ల గణేష్ ,సీత సుధాకర్ జినుకాల జయసూర్య, గోలి యాదగిరి, బిజిలికుమార్, కుక్కకృష్ణ, వేములఆనంద్, కూరపాటి బాబు, గ్యారే సందీప్, చేరాల సుధీర్, సూరపల్లి రాము, రుద్ర చందు, గంజి యుగంధర్,చేరాల మహేందర్, కుక్క అరుణ్, పెంట నవీన్, గోలిసదానంద్, అడేపు అరవింద్, సీత కృష్ణ, గుండు నవీన్ కుమార్, ముషం శ్రీనివాస్, జోగు శ్రీనివాస్, కస్తూరి భాస్కర్ పాల్గొన్నారు.

సంస్థాన్నారాయణపురం: కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్రెడ్డి,నాయకులు మందుగుల బాలకృష్ణ, కరెంటోత్ భిక్షపతినాయక్, ఘనం అంజయ్య, కుక్కల నర్సింంహా, ఉప్పల లింగస్వామి, కొనరెడ్డి నర్సింహ , జక్కిడి చంద్రారెడ్డ పగిల్లా శేఖర్, రాచకొండ రమేష్ బాబు, చిలివేరు కృష్ణ,బాలునాయక్, రమేశ్నాయక్, మల్లేష్,,సూర్వి ముత్యాలు, నరేష్, బల్గూరి శివ, నవీన్,దుసరి వెంకటేష్, చిలివేరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :భువనగిరి శివారులోని రాయగిరి లోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, మండల మాజీ అధ్యక్షుడు కోట స్వామి ఆధ్వర్యంలో వృద్దులకు పండ్లు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు మెంబర్ కోట పోచయ్య, కోట గంగయ్య, ఆప్షన్ నెంబర్ కోట స్వామి దాస్, గ్రామ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి సుప్రీమ్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కోట మల్లికార్జున్, కోట శంకర్, కోట జాంగిర్, కోట రవి, కోట నరసింహ, కోట పరమేష్ , కోట కుమారస్వామి, కోట గణేష్, కోట శివకుమార్, కోట నరేష్, కోట కరుణాకర్, కోట సునీల్, కోట నరేష్ లు పాల్గొన్నారు.అదేవిధంగా భువనగిరి మున్సిపాలిటీలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ లక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ శ్యామల రవీందర్, మాజీ వార్డ్ సభ్యులు,ఫసియోద్దీన్ సీనియర్ నాయకులు మద్దూర్ రవీందర్రెడ్డి, బొజ్జ నవీన్, గుండ్ల రామకృష్ణారెడ్డి, పోచంపల్లి, ఏర్పుల ఎల్లేష్, మచ్చ రాజు, కొత్త జహంగీర్, పొలాల శేఖర్, భాస్కర్, మేడబోయిన మల్లేష్,బొజ్జ జగన్, బొజ్జరవి, కొజ్జా సతీష్, ముత్యాల వెంకటేష్,మేడబోయిన మహేష్, సుధగాని మధు, మారపల్లి శేఖర్ చింతల శివకుమార్, చింతల భిక్షపతి, చింతల యాదగిరి, చింతలబద్రి, పల్లెర్ల శివకుమార్, సార జీవన్,పరుశరామ్, సిలివేరు హరి, కొత్త చింటూ, చింతల రాజమణి,లక్ష్మీ, ఏర్పుల లక్ష్మీ పాల్గొన్నారు.

తిరుమలగిరి: కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎలిసోజు నరేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పాలకుర్తి రాజయ్య, సీనియర్ నాయకులు సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, బత్తుల శ్రీనివాస్ దాచేపల్లి వెంకన్న, మూల రవీందర్ రెడ్డి, రాపాక సోమేశ్, ధరావత్ రామోజీ, ప్రేమ్ప్రసాద్. గుగులోత్ భాస్కర్, బందేల రవి, ఫత్తేపురంసుధాకర్, కొత్తపల్లి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి: స్థానిక ఏరియా ఆసుపత్రిలో భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, పడిగల ప్రదీప్, ఆలేరు వినోద్, ఒక్కదోల సోమయ్య, పిట్టల బాలరాజు, దోనకొండ వనిత పాల్గొన్నారు.



రామన్నపేట...

రామన్నపేట:మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సుభాష్సెంటర్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీ రాజ్, మండల నాయకులు మహమ్మద్ అక్రమ్, నాసర్, సాల్వేరు లింగం, వార్డు సభ్యులు గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, భూపతి నర్సింహా, ఖరీం, గురుకు శివ, ఉదయ్, షబ్బీర్, పల్లపు రవి, గుంటోజు సైదాచారి, జవ్వాజి శ్రీకాంత్, గోదాస్ సాయి, లవణం సాయి, సింగరాజు యశ్వంత్, లవణం కృష్ణ, అజర్, బర్ల స్వామి, శివరాంజన్, రిజ్వాన్, అరుణ్, ఆరిఫ్, ప్రవీణ్, సబ్బురాజు, ధరమానందం స్వామి, గోవర్ధన్, చెరుకు అనిల్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట...

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను గుట్టలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి పాలాభిషేకం చేశారు.అనంతరం కట్ చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ ,పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి,మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ ,కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ ,నాయకులు గుడ్ల వరలక్ష్మి ,సుడుగు జీవన్ రెడ్డి ,పచ్చిమట్ల మనోజ్ ,గుల్లపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట : మండలకేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, ఇతర మహిళలు, కాంగ్రెస్ సీనియర్లు కేకు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రాజపేట లోని ప్రభుతాస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వార్డు సభ్యురాలు ఉమా, సిల్వేరు బాలరాజు గౌడ్, మేడిశెట్టి సురేందర్, ఐరెని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి, అంకతి బాలయ్య, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజి నాయక్, విఠల్ నాయక్, అకిరెడ్డి రమేష్, నర్సెట్టి కనకయ్య, వైరాగ్యం చంద్రశేఖర్, గుర్రం శ్రవణ్ కుమార్, ప్రభాకర్ దితరులు పాల్గొన్నారు.క్యాంపు నిర్వహకులకు రఘునాథపురం గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్కుమార్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, బింగి రమేష్, బత్తెం బాలరాజ్, సామల భాస్కర్, గుర్రం సిద్దిరాములు, కటకం గణేష్, బల్లయాదేశ్,డొంకిన భాస్కర్, రచ్చ నర్సింహులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన సేవ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తిక మాసం బహుళ పక్షం ద్వాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని ,శ్రీ స్వామి వారికి ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్చార్యులు శ్రీ స్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ నిత్య అర్చనలు అష్టోత్తర శతనామార్చన ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి మాట్లాడుతూ కార్తీక మాసం శనివారం ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి స్వర్ణపుష్పార్చన సేవ నేటి నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ,బొద్దుల వెంకటేశం,సామల భాస్కర్,వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు,చింతపండు శ్రీధర్ రావు, చెన్ను నర్సింగరావు, చెన్న బాలసిద్ధులు, కటకంసంతోష్, చిప్పసుదర్శన్ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలం రఘునాథ పురం గ్రామంలో గోర్ల బాలయ్య మరణించగా శనివారం ఆ కుటుంబాన్ని ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు .కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన భూనిర్వాసితులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బీఎస్.తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్కుమార్రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో భూనిర్వాసితుల సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నెం లతా రాజు,మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్నం శ్రీశైలం,గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు గణేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానించిన మేడిశెట్టి సురేష్

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బీర్ల ఐలయ్య రికార్డ్ స్థాయిలో మెజారిటీతో గెలుపొంది శనివారం ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరుతున్న సందర్భంగా రాజాపేటకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ ఘనంగా సత్కరించారు.యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు. బీర్ల ఐలయ్య కుటుంబం పేరున అష్టోత్తర పూజలు నిర్వహించారు.

పడిపూజ

నవతెలంగాణ-భువనగిరి

పరిహార పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కాలేరు లక్ష్మణరావు, ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజ్శర్మ, సాధు ఉపేందర్,శ్రీను, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్లు పోల శ్రీనివాస్గుప్తా, దేవరకొండ నర్సింహాచారి, భక్తులు నేమూరి అశోక్గౌడ్, కొల్లూరి రాజు, దర్గాయి దేవేందర్, మాయ ప్రభు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

పేదలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



పట్టణంలోని సుందర్ నగర్‌లో గల తబిత శ్రీ మరియు శిశు సేవా ఆశ్రమంలోని వృద్ధులకు, మహిళలకు, అనాధలకు 110 మందికి దాతలు నూతన దుస్తులు అందజేశారు. అనంతరం మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు, అదేవిధంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆచార్య అహరోన్ తిగుళ్ళ, ఎలిశమ్మ, రోజా, యాదమ్మ, ఐజాక్, సంజీవరావు, రాజ్యం, స్టీఫెన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని నామనాయక్ తండా గ్రామానికి చెందిన రమావత్ చిట్టీ కాలు జారీ కింద పడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి భాదితురాలిని ఆసుపత్రిలో పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటుగా కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కిషన్, రాజు, హరిప్రసాద్, గంగూలీ, వెంకటి, గోపాల్, శ్రీను, శివరాం, చత్రు, భాస్కర్, పరమేష్ తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మీ పథకాన్ని మహిళలు వినియోగించుకోవాలి



ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన ఏడీఏ, డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఏడిఏ నాగమణి, డీఎస్పీ వెంకటగిరి కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ఆర్టీసీ డిపోలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను సురక్షితంగా గమ్యస్థానానికి ఆర్టీసీ చేరుస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణించే విధంగా మహిళలు పాటుపడాలన్నారు. తొలిసారిగా ఉచిత ప్రయాణం చేయడం పట్ల మహిళా ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ నరసింహారావు, డిపో మేనేజర్ బోలెద్దూ పాల్, ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు, కౌన్సిలర్ అనిత మాజీ కౌన్సిలర్ బల్గూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న సర్పంచ్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం చేసి అక్కంపల్లి గ్రామ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకెళితే.. మద్దిమడుగు అంజయ్య ఇటీవల రక్తపోటు(బిపి)కి గురై హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుకున్న సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ ఆ కుటుంబాన్ని శనివారం పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వ్యక్తిగతంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ ఎం.వెంకటయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అల్లంకిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అల్లం కిరణ్ కుమార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు లోటస్ హైస్కూల్ హనుమాన్‌పేట ఫ్లైఓవర్ దగ్గర గల పాఠశాలలో 8 9 10 తరగతి విద్యార్థులకు " రైతులు ఎందుకు తను పండించిన పంటకు తాను ధర నిర్ణయించలేక పోతున్నారు" అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని 8 9 10 తరగతుల నుండి స్కూలుకు పది మంది విద్యార్థులను ఎంపిక చేసి వ్యాసరచనకు పోటీలకు పంపవలసిందిగా పాఠశాలల యాజమాన్యాలను కోరారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 13వ తేదీన జరిగే అల్లం కిరణ్ వర్ధంతి సమావేశంలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని అన్నారు.



మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తిప్పర్తి ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మి లింగారావు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన ఎల్లబోయిన కావ్య శ్రీ అనారోగ్యంతో హైదరాబాదులోని పారామిత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కావ్య శ్రీ వైద్యం కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు పాప చికిత్స కోసం రూ. 21,700 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మ దేవర నరేష్, కృష్ణ ప్రసాద్, 9నెట్ నరేందర్, క్రాంతి, ప్రవీణ్, ప్రసాద్, సతీష్, సైదులు, విష్ణు, నాగాచారి, శంకరయ్య, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి కష్టపడ్డందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ నివాసంలో ఇండియా



నల్గొండ కలెక్టరేట్..

కూటమి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు, ఎంపీపీ, జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఇచ్చిన మెజార్టీ ప్రకారం అందరం ఐక్యతతో ముందుకు పోయి నమ్ముకున్న ప్రజలందరికీ న్యాయం చేద్దామని పిలుపునిచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గతంలో కాంగ్రెస్ జెండా పడితే నవ్విన సందర్భాలు కూడా ఉన్నాయని, జెండా పట్టి కష్టపడ్డందుకు తగిన ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగంతో ఏర్పడిన రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన సాగించాడని విమర్శించారు. కెసిఆర్ పాలన నుంచి విముక్తి లభించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు కోరుకున్న ప్రజా సంక్షేమ పాలన వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని అన్నారు. గతంలో ఆయన చేసిన త్యాగం, పేద ప్రజల కోసం చేసిన సహాయ సహకారాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషి ఫలితంగా ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాడని అన్నారు. ఇక పార్టీలకతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీపీ మనిమిద్దె సుమన్, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, తిప్పర్తి మండల కాంగ్రెస్


చిట్యాల టౌన్..

పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, కౌన్సిలర్లు కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, గడిగ శ్రీనివాస్ హిమబిందు, ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, జూలకంటి శ్రీనివాస్, సమద్, ఇంతియాజ్, అమీర్, బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల శ్రీనివాస్, కత్తుల కోటి, సట్టు శంకర్, జూలకంటి శ్రీనివాస్,కంచి మధు సుధన్, దేవుని వెంకన్న,పున్న పవన్ కుమార్, అల్లి సుభాష్ యాదవ్,నల్గొండ అశోక్, ఇంతియాజ్ హుస్సేన్, ఎంఏ ఖయ్యూం,బాబా, పిల్లి రమేష్ యాదవ్, అఫ్జల్ ఖాన్, గోలి రవి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, ఎగ్గడి సుజాత,బొడ్డుపల్లి జానకి, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, పొట్టబత్తుల సత్యనారాయణ,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, గురిజ వెంకన్న, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

టీయూఎఫ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ


మిర్యాలగూడ రూరల్..

ఉద్యమకారులకు నిజంగా న్యాయం చేసే వ్యక్తి సోనియా గాంధీ మాత్రమేనని,అందుకే ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుంటామని,సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించినందున ఉద్యమ కారులందరు కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్, కన్వీనర్ వంటపాక యాదగిరి, కమిటీ సభ్యులు వల్కి వెంకటేశం,పందిరి సైదులు,ముస్తఫా,లింగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ:

తెలంగాణ ప్రధాత తల్లి సోనియమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజీవ్ భవన్, ఇందిరమ్మ కాలనీలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ నిస్వార్ధంగా ఈ దేశానికి చేసిన సేవలు అమోఘమైనవని అన్నారు. బిజెపి లాంటి మతతత్వ పార్టీలు సోనియాగాంధీ విదేశీ మహిళగా ఆమెను అవమానపరిచిన నేపథ్యంలో ఆమె ప్రధానమంత్రి పదవిని సునాయాసంగా వదిలి ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసి క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగారన్నారు. అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి శరవేగంగా మారుతున్న రాజకీయాలను అర్థం చేసుకొని ఆమె క్రియాశీలక పాత్రను పోషించి యూపీఏ ని స్థాపించి యూపీఏ చైర్మన్గా దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లి ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ను ప్రధానమంత్రిని చేసి వారికి దశ దిశ నిర్దేశం చేశారని గుర్తు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది భారతదేశాన్ని ఆర్థిక మాంద్యం నుండి కాపాడి ప్రపంచంలోనే భారతదేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదటానికి మన్మోహన్ సింగ్ పాలనాదక్షిత సోనియాగాంధీ ముందుచూపు ఎంత దోహదం చేశాయని అన్నారు. తెలంగాణ సాధన విషయంలో ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి ఆమె మాట నిలబెట్టుకోవడం ఆమె


మిర్యాలగూడలో..

గొప్పతనానికి నిదర్శనమన్నారు. తల్లి సోనియా గాంధీకి ఆమె జన్మదినం రోజున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమెకు ఒక గిఫ్ట్ ఇచ్చామని అందుకు మేమంతా సంతోషిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్, పొదిలా వెంకన్న, అర్జున్, అజర్,సలీం, అరిఫ్, సైదులు మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, లావూరి రవి నాయక్, జిల్లా ఎంపీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కోడి రెక్క ఇంద్ర కుమార్, గోదాల జానకి రామ్ రెడ్డి, అంబటి వెంకటకృష్ణ, శరత్ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:

చిట్యాల పట్టణంలోని కనకదుర్గమ్మ గుడి సెంటర్లో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి హాజరైనారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న


గుడిపల్లిలో..

మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, కాటం వెంకటేశం,ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, బట్టు ఐలేష్, రేముడాల లింగస్వామి, కోమటిరెడ్డి రామిరెడ్డి, చేపూరి మారయ్య, జిట్ట చంద్రకాంత్, ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం, బొబ్బిలి రామ్ రెడ్డి, జంపాల వెంకన్న, రేముడల మధు, పోకల యేసు, పాల శివ, జిట్ట చిన్నస్వామి, దేశపాక రాజేష్, కోమిడాల నర్సిరెడ్డి, జిట్ట బిక్షం, దామనూరి సైదులు, గంగాపురం గణేష్, ఎండి ముబీన్, నూనె శ్రీకాంత్, కుక్కల దిలీప్ (టిల్లు), తాండూరు చంద్రం, గొండ్ర మహేందర్ రెడ్డి, ఎడ్ల మహాలింగం, గాలి యాదగిరి, నూనె శ్రీను, రేముడల యాదయ్య, ఎస్కే కరీం, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎలికట్టే గ్రామంలో..

మండలంలోని ఎలికట్టే గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ కేకే కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నాగార్జున యాదగిరి, మాజీ సర్పంచ్ గుండె పద్మ నర్సిహ్మా, పొలగోని సత్తయ్య, కొండకింది యాదగిరి రెడ్డి, నాయకులు గుత్తా యాదగిరి రెడ్డి, కొండ ఎల్లయ్య కొండకింది వెంకట్ రెడ్డి, కాటం వెంకన్న, ఉయ్యాల శివ, గడ్డం శ్రీను,కొండ సత్తయ్య, ఉయ్యాల స్వామి, ఉయ్యాల పెంటయ్యా, కొండ గురువాయ్య గడిగలశేఖర్, పరుషణబోయిన క్రాంతి, చర్లపల్లి లింగస్వామి, కాటం వెంకటేష్, కొండ నరేష్, ముశం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మాదుగులపల్లి:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ


మాదుగుల పల్లిలో..

పుట్టినరోజు వేడుకలు శనివారం రోజు మాడుగులపల్లి మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పుల్లెంల సైదులు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బట్టు మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నరసింహ,అభంగాపురం ఎంపీటీసీ జిల్లా రేణుక, ఎక్స్ ఎం పి టి సి మల్లెపల్లి నాగమ్మ, మంత్రల కవిత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పందిరి వెంకన్న,ఆరూరి నరేష్, మంత్రాల వెంకటరెడ్డి, గొట్టిముక్కల నాగాచారి, సింగం కార్తీక్, చనగోని సైదులు, బట్టు మహేష్, ఎస్.కె సయ్యద్ పాషా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది విద్యార్థుల ఆత్మబలిదానం చేసుకోగా చలించినా సోనియాగాంధీ 4కోట్ల మంది తెలంగాణ ప్రజల కోరిక నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయుకులు బండి నాగేశ్వరరావు అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచారు. అడవిదేవులపల్లి బస్టాండ్ ఆవరణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం హస్పటల్ లో రోగులకు పండ్లు పంపిన చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు గోపగానిహనుమంత్, పేదింటి రామూర్తి, పేర్ల గంగరాజు,అన్నబోయిన మల్లికార్జున, పసుపులేటి శ్రీను, బండి నరసింహ రావు,గిరిజన నాయకుడు కుర్ర అశోక్, పాశం


అడవిదేవులపల్లిలో..

లక్ష్మయ్య,మర్రి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గున్నారు.

గుడిపల్లి:

దేవరకొండ నియోజకవర్గం లోని గుడిపల్లి మండలం కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా, పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ కార్యాలయంలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కష్టపడి ఇచ్చిన తెలంగాణలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ మండల వెనుకబడినటువంటి తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాల్గొని తెలంగాణను సస్యశ్యామలంగా మార్చుతామని అన్నారు ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోడియ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆడేపు సతీష్ ,కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ నారాయణ బోదసు భిక్షం, గిరి వెంకటయ్య, సయ్యద్, శంకర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: సోనియా గాంధీ జన్మదిన వేడుకలు స్థానిక రైతు బంజారా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పండ్లు అందజేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు హన్యానాయక్, రమాబాయి,


నకిరేకల్‌లో..

చిన్నారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దామరచర్ల :

దామరచర్లలో శనివారం జరిగిన సోనియాగాంధీ జయంతి వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, నర్సింహారెడ్డి, జిదయ్య యాదవ్, సద్దాం, చరణ్, ఖాదర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్:

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో 9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, ఓర్సు నరసింహ, కృష్ణ, మసీదు, రాము, హనుమంతు, పాలు, అంజి, చిన్ని వాసు, శంకర్, సురేష తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ:

మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం ఏఐసీసీ


శాలిగౌరారంలో..

జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు సోనియాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు.అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి కార్యకర్తల సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సిద్దాపురం జంగయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్, సిరిపంగి శ్రీనివాస్, చంద్రశేఖర్, కొట్టం శ్రీనివాస్ యాదవ్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం:

సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ చైర్మన్ అన్న బోయిన సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాకాల సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరమాల నరేష్ బీసీ సెల్ అధ్యక్షుడు నోముల రవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గూని వెంకటయ్య, జడ్పీటీసీలు నోముల జనార్ధన్, నక్క మల్లేష్, మరియు అన్ని గ్రామశాఖ అధ్యక్షులు సీనియర్ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ నాయకులు ఎన్ఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్:

సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్లో శనివారం కేక్ కట్ చేసి స్వీటు పంపించేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు యానాల లింగారెడ్డి, ఎండీ,అబ్దుల్లా, నార్కట్ పల్లి రమేష్ , కదిరే వీరేందర్, మూడుదుడ్ల శీను, కోమలి శ్రీధర్, మాదాసు నాగరాజు, బాధిని సత్తయ్య, ఒంటపాక సైదులు, రాపోలు శీను,రాంబాబు, మోహన్, శివ, కనకయ్య, చింతపల్లి రాజు, నారగోని సత్యం, పాల్వాయి వీరస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ..

సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస కరుణాకర్ రెడ్డి, గోలి పద్మ, కొండ అంజమ్మ జ్యోతి, అబ్దుల్


పెద్దఅడిశర్లపల్లిలో..

మాజీద్ , ఒంటెపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి:

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకున్నారని,ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య అన్నారు.శనివారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఆయన అధ్వర్యంలో పార్టీ సీనియర్, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకొని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా

మంత్రి సీతక్కను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్



నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసూరి అనసూయ సీతక్క ను శనివారం చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్స్ చాంద్ పాషా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వేముల వీరేశం అనే నేను....




నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన వేముల వీరేశం శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం ఆయన మాటలలోనే.. వేముల వీరేశం అను నేను.. శాసనసభ సభ్యుడుగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను చూపుతానని, భారత దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధ సక్తులతో నిర్వహిస్తానని పవిత్ర హృదయంతో ప్రతిజ్ఞ చేస్తున్నాను. తెలంగాణ శాసనసభ్యుడునైన వేముల వీరేశం అను నేను సభా నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటినీ అనుసరిస్తానని, సభా మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని పవిత్ర హృదయంతో ప్రతిజ్ఞ చేస్తున్నాను' అని ప్రమాణ స్వీకారం చేశారు.

గ్రామాల్లో..

ఎన్నికల సందడి..!

- సర్పంచ్ పదవికి ఆసక్తి చూపుతున్న యువత
- ఫిబ్రవరి 1తో ముగియనున్న జీపీల గడువు
- మండల పరిధిలో13 గ్రామ పంచాయతీలు
- కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ నాయకుల చూపు ?



నవతెలంగాణ-అడవిదేవులపల్లి

తెలంగాణ రాష్ట్రము లో హోరాహోరిగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పండుగ ముగిసింది. ఇప్పుడు మరో ఎన్నికల పండుగకు ముహూర్తం ఖరారైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బి ఆర్ ఎస్, సిపిఐఎం, బిజెపిపార్టీ అభ్యర్థులు ఓటమిపాలవడంతో ఆయా గ్రామాల్లో ఆ పార్టీ అభ్యర్థులు డైలమాల పడ్డట్టు వినికిడి.ఓటమి షాప్ నుండి తేరుకోకముందే సర్పంచుల ఎన్నికల నగారా మోగనుంది.సర్పంచ్ గిరి పదవి కోసం గ్రామాల్లో యువత ఆసక్తి ఎక్కువ చూపుతున్నట్లు తెలుస్తుంది.మండల పరిధిలో మొత్తం 13 గ్రామపంచాయతీలు ఉండగా గతంలో ఒక్క గ్రామ పంచాయతీ మాత్రమే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించింది. మిగిలిన 12 గ్రామపంచాయతీలో బి ఆర్ఎస్ పార్టీ మద్దతు తో గెలిచారు. మండల పరిధిలో ఐదు ఎంపీటీసీలు మరియు జడ్పిటిసి కూడా బి ఆర్ఎస్ గెలుపొందింది.ఇప్పుడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు రెండో పరీక్ష మొదలుకానుంది.ఈ ఎన్నికల బరిలోఎక్కువగా యువత సర్పంచ్ల అభ్యర్థుల బరిలో ముందుకొస్తే గ్రామపంచాయతీ ఎన్నికలు మరింత ఆసక్తిగా మరణున్నాయి.

కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ నాయకుల చూపు..

కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమైనట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఏర్పాటైన బీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వెళ్లిన కాంగ్రెస్ చోటా మోటా నాయకులు సొంతగూటికి చేరేందుకు పావులు కలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పటికీ సరైన గుర్తింపు దక్కని అసమ్మతి నాయకులు కాంగ్రెస్ విజయంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చినట్లుగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని రోజులుగా నియోజవర్గంతో పాటు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు పలువురు మంతనాలు జరుపుతున్నట్లు గుసగుసలు బహిరంగనే వినిపిస్తున్నాయి. నియోజకవర్గం మొత్తం ఇదే పరిస్థితి కనిపిస్తున్నట్లు సమాచారం. కొత్తగా పార్టీలో చేరి నాయకులను పార్టీ కేడర్ నిరాకరిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన మమ్మల్ని పక్కనపెట్టి కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తారేమో అని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కేడర్ కొంతవరకు ఆందోళన చెందుతున్నట్టుగా తెలుస్తుంది.

పార్టీ మారేది లేదు..!

పార్టీ మార్పుపై కొందరు బీఆర్ఎస్, బీజేపీ నాయకులను సంప్రదించగా పార్టీ మారేది లేదని కరాకండిగా చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు జరిపేవిధంగా ప్రజలతో కలిసి పోరాడుతామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని పలువురు స్పష్టం చేస్తున్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం



నవతెలంగాణ-కేతపల్లి

అమరుల ఆశయాలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోళ్ల నరసింహారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకుడు బచ్చలకూరి వెంకటయ్య 65 అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.. ఈ సందర్భంగా అతని భౌతిక దేహానికి సిపిఐఎం పార్టీ నాయకులు ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి బోళ్ల నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ వెంకటయ్య తన జీవించి ఉన్నంతకాలం తాను పట్టినటువంటి ఎర్రజెండాన్ని వీడకుండా తన తుది శ్వాస వరకు ఎర్రజెండా వెంట ఉండి సిపిఐఎం పార్టీ చేసే ప్రజా పోరాటాల్లో గంగిరెద్దు ఆడించే కళాకారునిగా మంచి గుర్తింపు తెచ్చుకొని ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ఆయన ఆశయ స్పూర్తితో గ్రామంలోని యువకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లక్క పాక రాజు వెంకటయ్య కుమారుడు భాస్కర్ కర్ర బాలయ్య శ్రీపతి వెంకన్న అయ్యన్న పిట్ట ఎంకన్న పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం పట్ల హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా శనివారం ఏఐసీసీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77 జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ మహిళలకు కానుకగా టి ఎస్ఆర్టిసి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళలు హర్షం వ్యక్తం చేశారు.శనివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు మహిళలు తమ ఆధార్ కార్డును చూపించి బస్సులో ఉచిత ప్రయాణం చేసి సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వమే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడం వలన ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆటోలపై ఆధారపడినటువంటి కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్





మహిళలతో పాటు బస్సులో ప్రయాణం

ఉచిత ప్రయాణం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పరిమితి పెంపు పోస్టర్ ఆవిష్కరించి, పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుకు స్థానిక సంస్థల కలెక్టర్ పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి నుండి క్లాక్ టవర్ వరకు కలెక్టర్ సైతం బస్సులో ప్రయాణం చేశారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మి టికెట్‌లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ ఆర్ఎం. శ్రీదేవి, డిఎం. రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లచ్చు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ కాళిందిని, డిసిహెచ్ఎస్ డా.మాత్యు, మెప్మా పిడి కరుణాకర్, డిపిఆర్ఓ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి శాఖలు కేటాయింపు...!

- ఉత్తమ్ కు సీవీల్ సప్లై, నీటిపారుదల
- రోడ్లు, భవనాలు శాఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి
- కీలక శాఖలు అప్పగింత



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఈ ఇద్దరు కూడా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావడంతో మొదటి క్యాబినెట్‌లోనే వీరికి బెర్త్ కల్పించారు. సుదీర్ఘ చర్చలు అనంతరం శనివారం మంత్రులకు ఆయా శాఖలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. హుజూర్నగర్ ఎమ్మెల్యే నల్లమద ఉత్తంకుమార్ రెడ్డికు కీలకమైన పౌర సరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలను కేటాయించారు. నల్గొండ ఎమ్మెల్యే కోమటరెడ్డి వెంకటరెడ్డికి కీలకమైన రోడ్లు, భవనాల, సినిమాటో గ్రఫీ శాఖను కేటాయించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార ప్రకటన చేశారు. దీంతో వీరిద్దరూ ఆయా శాఖల మంత్రులుగా వ్యవహరించనున్నారు. కాగా ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటికే ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీ గా గెలిచారు. వైయస్, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య క్యాబినెట్లో ఐటి ఇండస్ట్రీస్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. వీరు ఇరువురికి కీలకమైన శాఖలు అప్పగించడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత బస్సు ప్రయాణం

• హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-సూర్యాపేట


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించింది. శనివారం స్థానిక కొత్తబస్టాండ్ లో మధ్యాహ్నం రెండు గంటల నుండి ఈ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచితంగా మహిళలు ప్రయాణించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని కలెక్టర్ వెంకట్రావ్, మాజీమంత్రి దామోదర్ రెడ్డి, డీవీఎం శివ శంకర్, డీఎం సురేందర్, ఏఎంటీ నాగశ్రీలు ప్రారంభించారు.జిల్లాలో సూర్యాపేట డిపో నుండి 45 ఎక్స్‌ప్రెస్ బస్సులు, పల్లె వెలుగు 62, కోదాడ నుండి 18 ఎక్స్‌ప్రెస్ బస్సులు,40 పల్లె వెలుగు బస్సులతో మొత్తం 165 బస్సులు జిల్లాలో ప్రయాణికుల కోసం అందుబాటులో ఉంటాయి.కాగా ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో బాలికలు, మహిళలు.. టీఎస్ ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగానే ప్రయాణించడానికి ఆసక్తిని చూపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీ బస్ సర్వీసులు ప్రారంభం తమకు వరమని అంటున్నారు. ఇది తమకు చెప్పలేని ఆనందం అని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చుతున్నారని మహిళలు అంటున్నారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా తమకు ఎంతో మేలు జరుగుతుందని మరికొందరు మహిళలు చెబుతున్నారు. కాగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళల రద్దీ పెరుగుతుందని, ఆ బస్సుల సంఖ్య కూడా తక్కువగా ఉండడంతో ప్రయాణించడం కష్టమేనని, బస్సులు పెంచి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మహిళలు కోరుతున్నారు.ఉచిత ప్రయాణంతో బస్టాండ్ ఆవరణంలో మహిళలతో కిక్కిరిసిపోయాయి.



భువనగిరిలో..

కూరగాయలకు ఉపయోగ పడుతుంది

దేవా తార,మద్దిరాల



ప్రతిరోజూ మద్దిరాల నుండి సూర్యాపేటకు బస్సులో రానుపోను చార్జీలు రూ.100 అవుతున్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన స్కీంతో బస్సులో ఉచిత ప్రయాణంతో మిగిలే రూ.100 ఇంట్లో కూరగాయల ఖర్చులకు ఉపయోగ పడుతాయి.

డబ్బులు ఆదా అవుతాయి

ప్రేమలత,చివ్వెంలమండలం



ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పతకం వల్ల బస్సులో ఉచిత ప్రయాణం తో మహిళలకు డబ్బులు ఆదా అవుతాయి.చుట్టాల ఇంటికి వెళ్లడానికిగాను మోత్కూరుకు వెళ్తున్నా.ఉచిత ప్రయాణంతో రానుపోను చార్జీలు రూ.360 మిగిలాయి.చాలా ఆనందంగా ఉంది.మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఈ స్కీంఅద్భుతమైనది... ఉపయోగకరమైనది.

ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రారంభించిన్న కలెక్టర్ కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శనివారం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలను శనివారం ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు గుర్తింపు పొందిన ప్రయివేట్ ఆస్పత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ ప్రారంభించి అదే బస్సులో ప్రభుత్వ ఏరియాస్పత్రి నుండి ఎండి భువనగిరి బస్టాండ్ వరకు మహిళలు, అధికారులతో కలిసి ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్ ఏ.భాస్కరరావు, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్యనిర్వాహక అధికారి ఎన్.గీత, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేందర్‌గౌడ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా రోడ్డు రవాణా అధికారి సురేందర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ చిన్నునాయక్, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

స్వీట్ల పంపిణీ

బాణసంచాతో హంగామా

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచుతూ రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కల్పించడానికి అభినందిస్తూ కాంగ్రెస్‌పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో బాణాసంచా కాల్చి మహిళా ప్రయాణికులకు పెద్దఎత్తున స్వీట్లు పంపిణీ చేశారు ఈ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోయే కాలంలో ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిగా అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, పిసిసి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి తహర్, మహిళా నాయకులు కౌన్సిలర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు స్థానిక బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో కేక్ కట్ చేసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు బోల్లేపల్లి వినయ్, మండల టౌన్ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్ గౌడ్, షరీఫ్, బాలు, తేజు , ప్రసాద్, రోహిత్, ఉదయ్, అవినాష్, ఉమేష్, పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

యాదగిరిగుట్ట: గుట్ట డిపో పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి కార్యక్రమాన్ని కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వరమన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ గీతారెడ్డి మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హెమెందర్‌గౌడ్, డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం గొప్ప విషయం: గౌలికర్ అనురాధ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించడం చాలా గొప్ప విషయం.ప్రభుత్వాలు ఎప్పుడు డీజిల్, పెట్రోల్ రేట్లు పెరిగాయని చార్జీలు పెంచడం తప్ప బస్సుచార్జీలు తగ్గించిన దాఖలాల్లేవు.అన్ని పథకాల కంటే ఇది గొప్పపథకం.ఈ పథకంలో ఇబ్బందుల్లేకుండా చూడాలి.

మహిళలను గౌరవించడం చాలా బాగుంది:యువతి లహరి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మహిళలకు,యువతులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళలను గౌరవించడం పట్ల సంతోషంగా ఉందవి.ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ తమకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన దాఖలాల్లేవు.ఈ పథకాన్ని చివరి వరకు కొనసాగిస్తే బాగుంటుంది.

సినీ ఫక్కీలో.. రూ.2.25 లక్షలు అపహరణ

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి ఎస్బిఐ బ్యాంక్ నుంచి డబ్బులు డ్రా చేసుకొని వస్తున్న రైతును వెంబడించి సినీ పక్కిలో నమ్మించి రెండు లక్షల 25 వేల రూపాయలు ను నగదుశుక్రవారం అపహరించిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగు చూసింది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని చిన్న తుమ్మల గూడెం ఆవాస గ్రామమైన ఆవులోని బావి గ్రామానికి చెందిన కన్నెబోయిన యాదయ్య, ధాన్యం అమ్మిన డబ్బులను ఎస్బిఐ బ్యాంక్ నుంచి డ్రా చేసుకొని రావడానికి ముగ్గురు గుర్తుతెరని తెలియని వ్యక్తులు గమనించి బ్యాంకు నుంచి బయటికి వెళ్లే క్రమంలో రోడ్డుపైన అతని బట్టలపై ఉమ్ము వేసి, అపరిశుభ్రం చేశ్వారు. బట్ట ల పై పడిన ఉమ్ము కడుక్కునే విధంగా చేశారు. నార్కట్ పల్లి 'బేకరీ హట్' వద్దకు వెళ్లగా అక్కడ అతనికి నీళ్ళ జగ్గంలో ఇచ్చి కడుళ్ళమ్మనీచెప్పి. అతను అట్టి డబ్బుల కవర్ ఒక కుర్చీమీద పెట్టి కడుక్కునే సమయంలో మోసపూరితంగా రూ.2,25,000 లు కల్గిన డబ్బుల కవర్ తీసుకోని పారి పోయారని కన్నెబోయిన యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జానారెడ్డి, జయవీర్‌కు అభినందనలు

నవతెలంగాణ-పెద్దవూర

శాసనసభ ఎన్నికలలో నాగార్జున సాగర్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ తో విజయం సాధించి ఎమ్మెల్యే గా ఎన్నికయిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని జనారెడ్డి నివాసం లో బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్, శ్రీ వైష్ణవి కన్ స్ట్రక్షన్స్‌పాండు రంగారెడ్డి మాజీ మంత్రి జానారెడ్డిని,అధిక మెజార్టీ తో గెలుపొందిన నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘన సన్మానం చేశారు.ఈసందర్భంగా ఆయన జనారెడ్డి, జయవీర్‌తో మాట్లాడారు.సన్మానం చేసిన వారిలో సర్పంచ్ లు పాపిరెడ్డి, శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, షేక్ ముస్తాఫ, మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్టారెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు నయీమ్ పాష, బోయగూడెం శేఖర్ యాదవ్, అబ్దుల్ కరీం, వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల అన్న ప్రసాదాలు, షెడ్డు బహూకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోనిఅమ్మనబోలు గ్రామంలో మాతృదేవోభవ అనుసూక్తితో అమ్మ దేశపాక భైండ్ల లక్ష్మి జ్ఞాపకార్థం పెద్ద కుమారుడు దేశపాక పరుశరాం, లావణ్య అయ్యప్ప స్వాముల కొరకు 70 వేల రూపాయలు ఖర్చు చేసి అన్న ప్రసాధముల షెడ్డు నిర్మాణం చేసినారు ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు ఆ గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రామిరెడ్డికి, దేశపాక పరుశరాం,కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడుకు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద ప్రమాణ స్వీకారం చేసే ముందు అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అసెంబ్లీకి వెళ్లారు.ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం అసెంబ్లీలో జరిగింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల బలి దానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పదేండ్లకాలంలో ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అమరవీరులకు పార్టీ ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పిస్తుందన్నారు.తెలంగాణ కోసం ఉద్యమాలు చేసిన కవులు కళాకారులకు ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తుందని తెలిపారు.అనంతరం అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని నూతన ఎమ్మెల్యేగా తెలుగులో దైవ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు.